ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
ఆదివారం 24 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm

ఊకే అబ్బయ్య మృతికి

# సీఎం రేవంత్ నివాళి



భద్రాద్రి : గిరిజన నాయకులు, శాసనసభ మాజీ సభ్యులు ఊకే అబ్బయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. అబ్బయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఊకే అబ్బయ్య ఉమ్మడి రాష్ట్రంలో బూర్గంపహాడ్ నియోజకవర్గం నుంచి ఒకసారి, ఇల్లందు నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు అమూల్యమైన సేవ లందించారని సీఎం గారు గుర్తుచేశారు.

సినీనటుడు అలీకి

# నోటీసులు

నవాబు పేట మండలం ఎక్మామిడిలోని ఫామ్‌హౌస్‌లో అక్రమ నిర్మాణాలు
రిప్లయ్ రెడీ అవుతున్న యాక్టర్



వికారాబాద్ : సినీ నటుడు అలీకి పోలీసులు నోటీసులు ఇచ్చారు. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం ఎక్మామిడిలోని ఫామ్‌హౌస్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని నోటీసులు ఇచ్చారు. గ్రామ కార్యదర్శి శోభారాణి నోటీసులు జారీ చేసింది. అలీకి సిటీ శివారులో ఫాంహౌస్ లో ఉంది. ఇటీవల ఇక్కడ నిర్మాణాలు చేపట్టారు. దీనిపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో అధి కారులు స్పందించారు. ఇక్కడ చేపడుతున్న నిర్మాణాలకు ఎలాంటి అనుమతి తీసుకోలేదని గుర్తించి నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నోటీసులు అందుకున్న అలీ కూడా రిప్లయ్ ఇవ్వడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం.

సంగారెడ్డి సెంట్రల్ జైలుకు..

# ఎన్ హెచ్ ఆర్ సీ బృందం

లగచర్ల నిందితుల విచారణ
ఇదే జైలులో రిమాండ్ ఖైదీలుగా
ఏ2 సురేశ్ సహా 19 మంది



సంగారెడ్డి : సంగారెడ్డి జైలుకు ఎన్ హెచ్ ఆర్ సీ బృందం చేరుకుంది. లగచర్ల ఘటనలో జైల్లో ఉన్న నిందితులను ఎన్ హెచ్ ఆర్ సీ ప్రతి నిధులు కలిశారు . సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఉన్న ఏ2 సురేశ్ సహా 19 మంది నింది తులను ఉన్నారు. ఎనిమిది మందితో కూడిన బృందం ఇక్కడికి చేరుకుంది. నిందితులను విచారిస్తుంది.

లగచర్ల.. కలెక్టర్ పై దాడి ఘటనలో ఇదే జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఈనెల 11వ తేదీ నాడు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా జరిగిన ఘటన తర్వాత సురేశ్ పరారయ్యాడు. ఇటీవల అతనితోపాటు ఇద్దరు కూడా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఈ ముగ్గురిని కూడా ఇదే జైలుకు తరలించారు. ఇప్పటి వరకు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. బీసీ కమిషన్ కూడా కలుపుకొని వివరాలను సేక రించింది

# అదానీ అమెరికా వ్యవహారం సుప్రీంకు

సోలార్ ప్రాజెక్టు కాంట్రాక్టుల కోసం ముడుపులు ఇచ్చారనే ఆరోపణలు
ఉన్నత న్యాయస్థానంలో విశాల్ తివారీ అనే వ్యక్తి పిటిషన్
మరో వైపు 21 రోజుల్లో సమాధానం ఇవ్వాలని అమెరికా ఎఫ్ఈసీ సమన్లు



న్యూఢిల్లీ : అదానీ అమెరికా వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. పుడుపుల వ్యవహారం దర్యాప్తు చేయాలని విశాల్ తివారీ అనే వ్యక్తి పిటిషన్ వేశారు. గతంలోని హిండెన్ బర్గ్ రిపోర్టుపై కూడా దర్యాప్తు చేయాలని పిటిషన్ వేశారు. భారత్లో సోలార్ ఎనర్జీ ఒప్పందాల కోసం గ్రూప్ 2,200 కోట్లు లంచం ఆఫర్ చేసిందన్న ఆరోపణలపై ఇటీవల అమెరికాలో కేసు నమోదైంది. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ సహా 8 మందిపై అభి యోగాలున్నాయి. ఈ వ్యవహారంలో రేపు విచారణ చేయాలని పిటిషన్ లో కోరారు.

మరో వైపు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన సోదరుడి కుమారుడు సాగర్ కు సమన్లు అమెరి కాలోని సెక్యూరిటీ అండ్ ఎక్సైజ్ కమిషన్(ఎఫ్ఈసీ) జారీ చేసింది. సోలార్ ప్రాజెక్టు కాంట్రాక్టు కోసం లంచం ఇచ్చారనే ఆరోపణలపై వివరణ కోరుతూ సమన్లు జారీ చేసింది. అహ్మదాబాద్ లోని ఇంటి అడ్రస్ కు ఈనెల 21వ తేదీతో ఉన్న సమన్లు పంపింది. 21 రోజుల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఫెడరల్ రూల్ ఆఫ్ సివిల్స్ ప్రొసీజర్స్ రూల్ నంబర్ 12 ప్రకారం సమాధానం ఇవ్వాలని లేకుంటే తగిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించింది.

డిసెంబరు 9లోగా

# కేబినెట్ విస్తరణ

9 నుంచి అసెంబ్లీ సమావేశాలు
ఆరు పదవులకు 10 మంది పోటీ



హైదరాబాద్ : తెలంగాణ మంత్రివర్గం విస్తరణ జరుగనుంది. కేబినెట్ లో ఆరుగురికి మంత్రి పదవులు దక్కనున్నాయిని తెలుస్తోంది. డిసెంబరు 9 లోపు కేబినెట్ విస్తరణ జరుగనుంది. 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. కుల గణన సర్వే, ఆర్ఓఆర్ చట్టంపై చర్చ జరగబోతోంది. ఈలోగా ఖాళీగా ఉన్న మంత్రిత్వ శాఖ ను పూర్తి చేయడంపై కూడా దృష్టి పెట్టింది. మహారాష్ట్ర ఫలితాలు వచ్చేశాయి కనుక సీఎం పేషీ పూర్తి ఫోకస్ పెట్టనుందని తెలుస్తోంది.

నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రస్తుత కేబినెట్ లో ప్రాతినిధ్యం లేక పోవడంతో విస్తరణ మరింత కీలకంగా మారింది. ఈసారి కేబినెట్ లో మైనా ర్టీలకు, యువ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ రిజర్వ్ ఇస్తామని సీఎం హామీఇచ్చారు. విస్తరణపైనే కాకుండా కొన్ని శాఖల మార్పు కూడా కసరత్తు జరుగుతోంది. ఆరు స్థానాలకు గాను పది మంది పోటీ పడుతున్నట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, వివేక్, నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావు, మహబూబ్ నగర్ నుంచి శ్రీహరి, ఎస్టీ కోటాలో బాలునాయక్ పేరు కూడా విని పిస్తోంది. అలాగే రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రి పదవి దక్కే చాన్స్ ఉందని సమాచారం.